# పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ

3వఅంతస్థు, ఇంజనీర్-ఇన్-చీఫ్ (పి.హెచ్)ఆఫీస్కాంప్లెక్సు,ఎ .సి .గార్డ్స్,హైదరాబాద్500004-

శ్రీ. సోలమన్ ఆరోఖ్య రాజ్ , **I.A.S**
మిషన్ డైరెక్టర్, మెప్మా.

**<u>సర్క్యులర్ నెం.. 2915 /సామాజికభద్రత/ D2/ అన్న అభయహస్తం/ 2013-14 తేది :18.2.16</u>**

**విషయం:** మెప్మా– సామాజిక భద్రతా విభాగము - అన్నఅభయహస్తం పథకం –స్వయంసహాయక సంఘాలలో నమోదయిన సభ్యుల నుంచి వార్షిక వాటాధనము 01/04/2016 నుండి 31/03/2017 వరకు వసూలు చేసి ఫించన్ నిధికి జమ చేయుట – మార్గ దర్శకాలు – మరికొన్ని -జారీచేయుట – గురించి.

**సందర్భము:** సర్క్యులర్ నెం. 2915 /సామాజికభద్రత/ D2/ అన్నఅభయహస్తం/ 2013-14 తేది:06 /02 / 16

*****

పైన తెలిపిన సందర్భానుసారం 01/04/2016 నుండి 31/03/2017 వరకు పథకంలో సభ్యులుగా కొనసాగుటకు సభ్యులనుండి వాటా ధనము వసూలు చేసి వారి ఫించన్ ఖాతాకు జమ చేయుటకై మార్గ దర్శకాలు ఇవ్వడం జరిగినది.

దీనికి కొనసాగింపుగా మరికొన్ని మార్గ దర్శకాలు ఇవ్వడం జరుగుతున్నది.

- సంఘ సందర్శిని కార్యక్రమములో భాగంగా సంఘ సందర్శిని ఫార్మేట్ తో పాటు తప్పనిసరిగా అన్న అభయహస్తం యొక్క డిమాండ్ నోటీసులు సంబందిత సభ్యురాలి వరకు చేర్చవలయును.
- జిల్లా స్థాయిలో సంఘ సందర్శిని ఫార్మేట్ లో పొందుపరచిన వివరములతో పాటు ఇన్స్యూరెన్స్ యొక్క వివరములను కూడా సేకరించవలయును. ఇందువలన ఎవరెవరు ఇన్స్యూరెన్స్ లో వున్నారో ఇంకను ఎవరెవరిని ఇన్స్యూరెన్స్ లో చేర్చవలయునో తెలుస్తుంది.
    - సంఘ సందర్శిని ఫార్మేట్ వెనుక భాగం లో
    - ఏదేని ఇన్స్యూరెన్స్ పథకం లో నమోదు అయి వున్నారా ?
    - ఉన్నచో ఈ క్రింద తెలుపబడిన పథకం ఎదురుగా టిక్ మార్క్ పెట్టవలయును.
        - ABH అన్న అభయహస్తం
        - RAABY రూరల్ అం ఆద్మీ భీమా యోజన
        - UAABY అర్బన్ అం ఆద్మీ భీమా యోజన
        - PMJDY ప్రధానమంత్రి జనధన యోజన

- PMSBY ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన ( Rs.12/- premium per annum)
- PMJJBY ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన (Rs.330/- premium per annum)
- APY అటల్ పెన్షన్ యోజన

- ఐ బి డేటా తో అనుసంధానము చేయుటకు అన్న అభయహస్తం సభ్యురాలి యొక్క ఆధార్ నెం ను తప్పనిసరిగా సేకరించవలయును.
- ఆధార్ నెం ను ఆన్ లైన్ లో పొందుపరచుటకు అభయహస్తం యొక్క రెన్యువల్ స్క్రీన్ నందు వెసులుబాటు కల్పించబడినది.
- రెన్యువల్ స్క్రీన్ నందు ఆధార్ నెం. తప్పనిసరి చేయబడినది. సభ్యురాలి ఆధార్ నెం. లేని యెడల రెన్యువల్ జరగదు.
- ప్రతి మెంబర్ ను అభయహస్తం రెన్యువల్ కొరకు ప్రోత్సహించ వలయును. ఏదేని కారణము చేత సభ్యురాలు అభయహస్తం రెన్యువల్ కొరకు అంగీకరించని ఎడల అట్టి ఫాలసి ని రద్దుచేయమని కోరుతూ బ్యాంక్ ఖాతా యొక్క వివరములు తెలిపిన యెడల వారి యొక్క ఫాలసి ని రద్దు చేస్తూ , కార్పస్ ను బ్యాంక్ ఖాతా కు బదిలీ చేయబడును..

కావున మెప్మా పధక సంచాలకులు అందరు నిర్దేశించిన గడువు లోపు అనగా 25.3.2016 లోపు అభయ హస్తం పథకములో నమోదయిన ప్రతి యొక్క సభ్యురాలి నుండి సభ్యత్వ వాటా ధనము ఫించన్ నిధికి జమ అయ్యేందుకు ఎప్పటి కప్పుడు తగు చర్యలు తీసుకొనవలసినదిగా మరియు సంఘ సందర్శిని కార్యక్రమములో ఇన్స్యూరెన్స్ కూడా చేర్చి వివరములను తీసుకొనవలసినదిగా కోరడమైనది.

మిషన్ డైరెక్టర్ తరపున

ప్రతి పధక సంచాలకులు, మెప్మా అందరికి,

ప్రతి అధ్యక్షురాలు, పట్టణ సమాఖ్య అందరికి,

పి.ఓ యు.సి.డి, జి.వి.ఎం.సి మరియు వి.ఎం.సి తగు చర్య నిమిత్తం,

ప్రతి డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ గారికి తగు సమాచారం నిమిత్తము

ప్రతి డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ద్వారా మున్సిపల్ కమీషనర్లందరికి తగు చర్య నిమిత్తం,

ప్రతి ముఖ్య కార్యదర్శి, మున్సిపల్ శాఖ గారికి తగు సమాచారం నిమిత్తము.